శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పశు బీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశు భీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో ఐదు మండలాలకు సంబంధించిన పశువైద్యులు , పశు సహాయకులకు ఈ పథకం అమలు తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భీమా పథకం సంబంధించి జిల్లాకు 17500 పశువులకు భీమా ఇచ్చే లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 7500 పశువులకు భీమా సౌకర్యం కలిగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పాడి రైతులు, గొర్రెలు, మేకలు, పశు పెంపకం దారులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈ భీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతులు ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని ఆర్‌బీకేలలో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్లను డిస్ప్లే చేయాలన్నారు. అదేవిధంగా జూలై 31 వరకు పాడి రైతులకు ఉచిత సుమన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలోని పశు సహాయకులు, రిజిస్టర్లు, రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ పథకంలో రైతుల వాటా కేవలం 20 శాతం మాత్రమే అని, మిగిలిన 80 శాతం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కలిగిరి, కొండాపురం మండలాల్లో ఈ భీమా పథకం పూర్తిస్థాయిలో రైతులు సద్వినియోగం చేసుకున్నారన్నారు. అంతకుముందు గుమ్మలదిబ్బలో ఈ పాడిరైతులకు సంబంధించి బీమా పథకాన్ని వర్తించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పశువుల కొలతలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ పి. సోమయ్య, డిప్యూటీ డైరెక్టర్‌లు డాక్టర్ సురేష్, డాక్టర్ రమేష్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ ఐ. కృష్ణమౌర్య, డాక్టర్ ప్రసన్నాంజనేయులు సమావేశంలో పాల్గొన్న పశు వైద్యులకు, పశు సహాయకులకు, గోపాలమిత్రులకు ఈ పథకం నమోదులో సంబంధించి తగు సూచనలు , సలహాలు చేశారు.

## బిజేపి విద్యుత్ సంస్కరణలను వైకాపా అమలుచేయటం సిగ్గుచేటు

### -విద్యుత్ చార్జీలు తగ్గించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళణలు

### -విలేకరుల సమావేవంలో వామపక్ష నాయకుల వెల్లడి



**నెల్లూరు,జూన్22 ప్రభాతవార్త-విద్య** కేంద్రంలోని బిజెపి ప్రభుత ్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస ్కరణలను రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అమలుచేస్తూ ప్రజలపై మోయలేని భారాలను మోపటం సిగ్గుచేటని వామపక్ష నాయకులు ధ్వజమెత్తారు. గురువారం నగరంలోని స్థానిక సిపిఐ పార్టీలో సిపిఎం, సిపిఐ, కార్మికసంఘ నాయకుల సంయుక్త ఆధ్వర ంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు మాట్లాడుతు బిజెపి ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలను దేశంలోని అనేక రాష్ట్రాల్లో తిరస్కరించినా ఆంధ్రాలో మాత్రం ముఖ్యంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాటిని తూచా తప్పకుండా ఆచరించి ప్రజలపై గత మూడేళ్లలో రూ.1000 కోట్ల ఆర్థికభారాన్ని మెపారన్నారు. అలాగే ఈ ఏదాడి కూడా 6500కోట్ల రూపాయలను వసూళ్ల చేయ్యాలనే ఉద్దేశ్యంతో విద్యుత్ చార్జీలపేతులో వేల రూపాయల బిల్లులు అధికంగా వచ్చేలా చేసిందన్నారు, దీనని తమ పార్టీల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో అధికంగా వచ్చిన బిల్లులను ఉపసంహ రించుకునే వరకు ఈనెల 30వతేదీ వరకు దశలవారీగా ఉద్యమిస్తామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే 30 విద్యుత్‌భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీరెడ్డి, మాదాల వెంకటేశ్వర్లు, సయ్యద్ సిరాజ్, పసుపులేటి యానాదయ్య, షానవాజ్, మున్నా, గౌస్ పాల్గొన్నారు.
**గాంధీబొమ్మ వద్ద ఆందోళణ:** పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్‌చేస్తూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోనిస్థానిక గాంధీబొమ్మసెంటర్‌లో ఆందోళణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తన ఇల్లు ప్రభుత్వ స్థలంలో వుందని నిరూపిస్తే ఇంటిని బద్దలుగా పగులగొడతా

### నిరూపించకపోతే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి సోము వీర్రాజు రాజీనామా చేయాలి

### బిజెపి నేతలపై తీవ్ర స్థాయిలో రెచ్చిపోయిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** కావలి ముసునూరులోని తన ఇల్లు ప్రభుత్వ స్థలంలో వుందని నిరూపిస్తే తన ఇంటిని బద్దలుగా పగులగొడతానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే రాష్ట్ర అధ్యక్ష పదవికి సోము వీర్రాజు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు తనకు క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కావలి బిజెపి బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు వాస్తవాలు తెలుసుకోకుండా తనపై లేనిపోని నిందారోపణలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. చెప్పుడు మాటలు విని మాట్లాడాడో, ప్యాకేజికి లోబడి సోము వీర్రాజు విమర్శలు చేశారో తెలుసుకోవాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు దమ్ము ధైర్యం వుంటే, మొగొడివి అయితే నా ఇంటి పేపర్లు ఇస్తా ఏ అధికారికి ఇస్తావో ఇచ్చుకో దమ్ముంటే నిరూపించు అని సవాల్ విసిరారు. కర్ణాటకలో బిజెపి మంత్రులు తన వ్యాపార పార్టనర్లు, సన్నిహితులని నా స్థాయి, నా మంచితనం, నా నిజాయితీ వారిని అడిగి తెలుసుకోవాలని సవాల్ విసిరారు. కావలికి వచ్చే ముందు తనపై విమర్శలు చేసేటప్పుడు బిజెపి జిల్లా అధ్యక్షుడు భరతకుమార్ ఎలాంటి వ్యక్తో,కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎలాంటి వ్యక్తో తెలుసుకొని మాట్లాడాలన్నారు. కావలి నియోజకవర్గంలో ఎవరు బ్రతుకు ఏమిటో అందరికి తెలుసునన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు జేబుల్లో నుంచి ఈ రాష్ట్ర అభివృద్ధి ఇవ్వడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. కష్టపడి పైకొచ్చా బెంగుళూరులో వ్యాపారం చేసి స్థిరపడ్డానన్నారు. రాజకీయాల్లో తాను ఏ మేరకు నష్టపోయానో నీకేమి తెలుసునని సోము వీర్రాజుని ప్రశ్నించారు. ఇప్పటికైనా సోము వీర్రాజు మొగొడైతే నా ఇంటి స్థలం ప్రభుత్వ భూమిలో వుందని నిరూపిస్తే ఇంటిని బద్దలుగా కొడితే ఆ స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తానని రెచ్చిపోతూ హెచ్చరికలు చేశారు.చెప్పుడు మాటలు విని తనపై విమర్శలు చేస్తావా అంటూ హెచ్చరికలు చేశారు. బిజెపికి, ఆ నాయకుడికి ప్యాకేజి ఇస్తున్న నాయకుడు జగనన్న లేఅవుట్ పక్కన ఎకరా కోటి 30 లక్షలు పెట్టి కొనుగోలు చేసాడని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న మెగా లేఅవుట్‌లో తాను కోట్లు సంపాదించానని బురదజల్లడం, గవర్నర్‌ను కలవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిజాయితీకి నిలువుటద్దమన్నారు.

సాక్షాత్తు వెంకటేశ్వరస్వామి పాదాల చెంతన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ, అమిత్‌షాలు ఏమయ్యారన్నారు.మా ముఖ్యమంత్రి జగనన్నను విమర్శించే స్థాయి సోము వీర్రాజుకు లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో వైసిపి నేతలు గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి సునీత, పొనుగోటి అనూరాధ, మద్దిబోయిన వీరరఘుయాదవ్, పరుసు మాల్యాద్రి, షేక్ షాహుల్ హమీద్, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, మండలి వెంకట కృష్ణారావు, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), గుడ్లూరు మాల్యాద్రి, నియోజకవర్గంలోని వైసిపి నేతలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతి

**కొడవలూరు జూన్ 22 ప్రభాతవార్త:** మండలంలోని గండవరం గ్రామ శివారు గురువారం అల్లూరు కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం నీళ్లలో పడి ఉండుటం గమనించిన స్థానికులు సమాచారం మేరకు సంఘలన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. కొడవలూరు ఎస్సై సుబ్బారావు మృతుదేహాన్ని పర్శీలించగా అమె ఎర్రరంగు జాకెట్, తెల్లలంగా దుస్తులు ధరించి ఉన్నారని. చెవులకు చిన్న కమ్మలు, వయస్సు సుమారుగా 50సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. అంతేకాక మృతదేహం మూడురోజుల క్రితం ప్రమాదవశాత్తు నీటిలో పడి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు, ఈ మృతదేహం బుచ్చి మండలం నుంచి వచ్చి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

## మున్సిపల్ బస్టాండ్ ప్రారంభోత్సవానికి అందరూ హాజరు కావాలి

**ఆత్మకూరు, జూన్ 22ప్రభాతవార్త:**ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా ఎంజిఆర్ ఫౌండేషన్ సొంత నిధులతో నిర్మించిన ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. గురువారం మాజీ జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలసి బస్టాండ్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ 4.50కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన మున్సిపల్ బస్టాండ్‌ను శుక్రవారం ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమానికి 5మంది రాష్ట్ర మంత్రులు , నలుగురు ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎంపిలు, జిల్లాలోని ఎమ్మెల్యేలు,



మంత్రులు, ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారన్నారు. ఉప ముఖ్యమంత్రి షేక్ అంజాద్‌బాష, కె.నారాయణస్వామి,వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖామంత్రి పెనిపె విశ్వరూప్, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి నాగార్జున హాజరవుతారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి అసవరమైన మౌళిక సదు పాయాలు ఇప్పటికే ఆయా మంత్రుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని పరిశ్రమల శాఖ గుడివాడ అమర్‌నాథ్ ఆత్మకూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయ నున్న పరిశ్రమ గురించి ప్రకటన చేస్తారన్నారు. బస్టాండ్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## ఫేక్ డాక్యుమెంట్ సృష్టిస్తున్న మీసేవ కేంద్రం సీజ్, నిర్వాహకుడు అరెస్ట్

**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** రైతుల్ని మోసం చేస్తూ ఫేక్ డాక్యుమెంట్ సృష్టిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న మీ సేవ కేంద్రాన్ని సీజ్ చేసి నిర్వాహకుడు మురళిని అరెస్ట్ చేసినట్లు కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. గురువారం కావలి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్డీవో వివరాలు వెల్లడించారు. కావలి పట్టణం నార్తుజనతాపేటలో వున్న రాణి ప్రియాంక సోమినేని మీసేవ కేంద్రాన్ని సీజ్ చేసి రైతులను మోసగిస్తున్న నిర్వాహకుడు మురళీకృష్ణను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాళెంలో 12 ఎకరాలకు సంబంధించిన భూమిని నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ ఆధారంగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తహశీల్దార్ లాగిన్‌కు ఆన్‌లైన్ ద్వారా పంపడం జరిగిందన్నారు. 12 ఎకరాలకు సంబంధించి 12 మంది చెన్నాయపాళెం రైతుల పేరుతో ఫేక్ డాక్యుమెంట్లు తహశీల్దార్ లాగిన్‌లో గుర్తించడం జరిగిందన్నారు. పట్టా



భూమిని వారసత్వంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ ఆధారంగా ఈ ఫేక్ డాక్యుమెంట్‌ను సృష్టించి పాస్‌పుస్తకాల కోసం తహశీల్దార్ లాగిన్‌కు పంపడం జరిగిందన్నారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి సిబ్బందితో వెళ్లి మీసేవ కేంద్రంపై దాడి చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. రైతులు మోసపోవద్దన్నారు. భూముల రీసర్వే జరుగుతుందన్నారు. సాగుబడిలో వున్న భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి సంబంధిత సచివాలయాలు, తహశీల్దార్లు, విఆర్వోలు, తనతో సంప్రదిస్తే చట్టపరమైన న్యాయం కల్పించడం జరుగుతుందన్నారు. కావలి డివిజన్‌లోని తహశీల్దార్లు ప్రతి ఒక్క డాక్యుమెంట్‌ని క్షుణ్ణంగా పరిశీలించి చట్టపరంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కావలి తహశీల్దార్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

### కరెంటు వైర్లు తగిలి లారీ డ్రైవర్ మృతి

**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం గ్రామం బీచ్‌కు పోయే రోడ్డులో టిప్పర్ లారీలోని మట్టిని అన్‌లోడ్ చేస్తుండగా కరెంటు తీగలు టిప్పర్ లారీకి తగలడంతో లారీ డ్రైవర్ నరసింహారావు కరెంట్ షాక్‌కు తగిలింది. గురువారం కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా వైద్యులు మృతి చెందినట్లు దృవీకరించారు. జలదంకి మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన జలదంకి నరసింహారావుకు భార్య, ఇద్దరు కుమారులు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### ఇ.ఒ.పి.ఆర్.డికి గాయాలు

**వరికుంటపాడు, జూన్22, ప్రభాతవార్త:** ఎం.పి.డి.ఒ కార్యాలయంలో ఇ.ఒ.పి.ఆర్.డి.గ పనిచేస్తున్న సురేష్‌బాబు విదినిర్వహణలో జిల్లా కార్యాలయానిక వెళుతు వరికుంటపాడు సెంటర్‌లో సొమ్మసిల్లి పడిపోయాడు.దీంతో ఆయనకు గాయాలైనాయి.ఈవిషయం తెలుసుకున్న ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు స్థానికుల సాయంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు.

## ఏపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నెల్లూరు,జూన్22 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్యాలెండర్‌ను గురువారం నెల్లూరు నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఏపిబిఏ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముకా ్కల మాట్లాడుతు దేశ బ్యాడ్మింటన్ చరిత్రలో రాష్ట్రా క్రీడాకారులకు, రాష్ట్ర అసోసియేషన్‌ను సుస్థిర స్థానం ఉందన్నారు. మన రాష్ట్రం నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటారని గుర్తుచేశారు. ఇటీవల ఇండోనేషియాలో నిర్వహించిన అంతర్జాతీయ డబుల్స్ టోర్నమెంట్‌లో రాష్ట్రానికి చెందిన సాయిసాత్విక్ రాజ్, చిరాక్‌లు అద్భుత ప్రతిభ కనపరిచారన్నారు. 2023 స్పోర్ట్స్ క్యాలెండర్‌లో భాగంగా అండర్ 17 బ్యాడ్మింటన్ పోటీలను జులై





22నుండి 25 వరకు నెల్లూరు నగరంలో నిర్వహించనున్నామన్నారు. అండర్ 19 పోటీలను తిరుపతిలో జులై 28నుండి 31వరకు నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాష్ట్ర సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ బా ్యడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను ఆగస్టు 3నుండి 6 వరకు కడపలో నిర్వహించనునా ్నమని సుమారు 3వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. అలాగే రాష్ట్ర సబ్‌జూనియర్ అండర్-15 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను విశాఖపట్నంలో ఆగస్టు 31నుండి సెప్టెంబరు మూడు వరకు, అండర్13 పోటీలను ఒంగోలులో సెప్టెంబరు 7నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్నామన్నారు.రాష్ట్రమిని అండర్-11 ఛాంపియన్‌షిప్‌ను ఈస్టుగోదావరి జిల్లా మల్కిపురంలో, సెప్టెంబరు 24నుండి అక్టోబరు1 వరకు అండర్ 15, అండర్17 యోనెక్స్, సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను విజయవాడలో నిర్వహించనున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్పోర్ట్స్ క్యాలెండర్ వాల్‌పోస్టర్స్‌ను ఆవిష ్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షులు దూడల సుధాకర్, జిల్లా ప్రధానకార్యదర్శి నిమ్మల వెంకటేశ్వర్లు, డిఎస్‌డిఒ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్, సీనియర్ అధికారి విజయ్, అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్,రామ్మోహన్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఆకాష్‌రాం మృతి



**సైదాపురం జూన్ 22 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని పోలీస్‌స్టేషన్‌లో రాపూరు మండలం అక్కమాంబాపురం గ్రామానికి చెందిన వంగపాటి ఆకాష్‌రాం (19) అనే యువకుడు పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 20 వ తేదిన పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటనలో తిరుపతి లోని సిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతు బుధవారం రాత్రి 10.05 గంటలకు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించినట్లు ఆత్మకూరు డిఎస్‌పి ఎన్ కోటారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కష్టోడియల్ డెత్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని దర్యాప్తు అధికారిగా కావలి డిఎస్‌పి వెంకటరమణను జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి నియమించారని తెలిపారు. అదే విధంగా విచారణ అధికారి నెల్లూరు ఆర్‌డిఒ మలోలా చేపడుతున్నారని అన్నారు. ఆకాష్‌రాం మృతికి సరైన కారణాలపై విచారణ చేస్తున్నామని కోటారెడ్డి తెలిపారు.అయితే బుధవారం ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి తమ సిబ్బందితో కలిసి ప్రాథమికంగా విచారణ చేయించడం జరిగిందని దానికి పోలీస్‌స్టేషన్‌లో జరిగిన సంఘటనలో ఎస్‌ఐ నాగబాబుని కానిస్టేబుల్ వీరభద్రం ను బాధ్యులుగా గుర్తించి విదులలో నిర్లక్ష్యం వహించినందుకు వీరిద్దరిని జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనపై పూర్తిగా విచారణ అనంతరం ఎవ్వరెవ్వరు బాధ్యులు ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

### సైదాపురం ఎస్‌ఐ ,కానిస్టేబుల్ వీరభద్రం సస్పెండ్



## ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని చదవండి

**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చక్కగా చదువుకోవాలని ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి అన్నారు. కోవూరు మండలం జీవీకే చక్కిరాల దిబ్బ, పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు మాత్రమే పేదరికాన్ని దూరం చేస్తుందని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల కూలీ డబ్బులపై ఆశ పడకుండా వారిని బాగా చదివిస్తే మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానంలోకి వెళ్తారన్నారు. బాగా వెనుకబాటుకు గురైన చక్కిరాల దిబ్బ ప్రాథమిక పాఠశాలకు మంచి వసతులు కల్పిస్తామన్నారు. నాడు-నేడు మూడవ విడతలో ఈ పాఠశాలను ఎంపిక చేసి విద్యుత్ వసతి, ఫ్లోరింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పాఠశాలలో చిన్నారులు



నేలపై కూర్చొని ఉండడంతో దీనికి ఆమె స్పందించి వెంటనే ఈ పాఠశాలకు ఫర్నిచర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు.. విద్యార్థులకు చక్కని బోధన చేయడమే కాకుండా తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యా ఆవశ్యకతను వారికి కూడా తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు భారం దించుకునేందుకు తమ పిల్లలకు తక్కువ వయస్సులో ఎట్టి పరిస్థితిలో చేయరాదన్నారు. ప్రభుత్వం విద్య కోసం కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు వసతి గృహాలు ఏర్పాటు చేసి ఉందని, పిల్లలను వాటిలో చేర్పించి చక్కగా చదువుకోవాలని సూచించారు. పాటూరు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి ప్రధానోపాధ్యాయునికి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యాకానుకల విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ అహ్మద్, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్ భీమతాటి వెంకటరమణయ్య, సీఆర్‌పీ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ అశోక్, తదితరులు ఉన్నారు.

# సంక్షోభంలో ఆంధ్రరాష్ట్రం





**బుచ్చి జూన్ 22 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని విధాల రాష్ట్రం సంక్షోభంలో చిక్కుకొని పోయిందని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని టిడిపి కార్యాలయంలో అనుబంధ సంఘాలకు చెందిన కమీటిలతో ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం అడుగడుగున అరాచకమైన పాలన సాగిస్తుందని ఆయన విమర్శించారు.వైసిపి పాలనలో మహిళలకు భద్రత కరువు అయిందని మండిపడ్డారు.ప్రజలు సంతోషంగా ఉండాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని గద్దెదించి నారా చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళంకి ప్రజలు విశేష స్పందన లభిస్తుందని అన్నారు.జులై 5 వ తేది బుచ్చిరెడ్డిపాళెంలో నారా లోకేష్‌బాబు యువగళం పాత్ర కొనసాగే అవకాశం ఉందని అన్నారు. చంద్రబా బు నాయుడు హయాంలో 24 గంటలు విద్యుత్ ఇచ్చారని ఆయన ప్రశంసించారు.జగన్‌మోహన్‌రెడ్డి హ యాంలో 7 సార్లు కరెంటు చార్జిలు పెంచారు.ఆర్టీ సి బస్సు చార్జిలు పెంచారు.రాష్ట్ర ప్రజలు అన్ని విధాలా అవసు లు పడుతున్నారని అన్నారు.తెలుగుదేశం మ్యానిపెస్టుకి ప్రజలు విశేష ఆదరణ చూపిస్తున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులో ఫ్రీ, ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లు ఫ్రీ, నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలా అని ఎదురు చూస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా అనుబంధ సంఘాల వారితో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు.ఈకార్యక్రమంలో పార్టీ అధికా రప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య. జిల్లా బిసి సంఘం కార్యదర్శి బత్తల హరికృష్ణా, కౌన్సిలర్లు జూగుంట కళ్యాణ్, తాళ్ల వైష్ణవి,జూగుంట ఉత్తమ్, వింజంరామానాయుడు,వింజం మహేష్‌నాయుడు,రైతు విభాగం అధ్యక్షులు మాల్యాద్రి,వాణిజ్య విభాగం అధ్యక్షులు తిరివీధి రాధాకృష్ణయ్య, టౌన్ అధ్యక్షులు తాళ్ల నరసింహస్వామి,వల్లూరు శ్రీనివాసులు,మహేష్, మైనార్టీనాయకులు ఖాదర్‌బాషా,అక్తర్, షబ్బీర్,దశరద్,నియోజకవర్గం క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ఉసురుపాటి ప్రసాద్,పలువురు టిడిపి నాయకులు,కార్యర్తలు పాల్గొన్నారు.

# కోర్టు వీధిలో పందుల మందలు



**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** రౌండ్‌దిక్లాక్ జనసంచారం కలిగిన కావలి పట్టణ సబ్‌కోర్టు వీధిలో పందుల మందలు స్వైర విహారం చేయడంతో ప్రజలు, విద్యార్థులు భయకంపితులవుతున్నారు. ఏ నిమిషంలో పందులు పైనపడి ప్రాణాలు తీస్తాయో అన్న భయానక వాతావరణంలో రాక పోకలు సాగించాల్సి వస్తుందని ప్రజలు దుయ్యబ డుతున్నారు. పందుల మందల సంచారంతో శానిటేషన్ దుర్గంధభూయిష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. కావలి ఆర్డీవో, స్పెషలాఫీసర్ శీనానాయక్ వెంటనే చర్యలు చేపట్టి పందుల్ని ఏరివేసి ప్రజల్ని, విద్యార్థులను రక్షించాలని కోరుతున్నారు.

# నవోదయ విద్యాలయ ప్రవేశానికి ఫలితాలు విడుదల




**మర్రిపాడు,జూన్22ప్రభాతవార్త:** జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశానికి 2023-24విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 29న జరిగిన పరిక్షా ఫలితాలు గురువారం విడుదల చేశారని విద్యాలయ ప్రిన్స్‌పాల్ ఎస్.శ్రీనివాసరావ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు 6వ తరగతిలో చేరేందుకు సంబంధించిన అడ్మిషన్ ఫారాలను నేరుగా జవహర్ నవోదయ విద్యాలయంలో పొందాలని ప్రిన్స్‌పాల్ తెలిపారు. మిగిలిన వివరాలకు విద్యాలయ హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ 8985007588ను సంప్రదించాలని శ్రీనివాసరావ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థుల నెంబర్లు. ఎ 1042927, ఎం1042807, జె1045888, కె1042847, కె1042937, ఎన్1043069,ఎం1046191, కె1042858,జె1044024, జె1043113, ఐ1046254, ఓ1043451, జె1045312,ఎం1043427,జె1042763, కె1043680, ఐ1045881,కె1043646, జె1042810,ఓ1043769, జె1043136, ఐ1045812,ఎన్1043556,కె1044241, ఎన్1043799, జె1043979, జె1043781, కె1044428,ఎన్1043811, జె1044131,కె1045448, బి1044880 ఎం1044129,జె1044131, కె1045644, ఎన్1045591, ఎం1044147,జె1045325,కె1045738, కె1043549, జె1044198,ఎన్1045341, కె1045952, సి1043560, ఎం1044378, జె1045387, కె1046245, కె1043545, జె1044198, కె1043778, ఎం1044469, జె104511, ఓ1046266, సి1043974,జె1044588,జె1045505, ఎల్1043421,జి1044897,ఐ1044911, జె1045730,ఎల్1043816,ఐ1046089, ఐ1045298, ఎన్1045807, ఎల్1045265, ఐ1046156,ఎం1045410, ఎన్1045936,ఎల్1045403,పి1044876,జె1045476,జె1046137, ఎల్1045863,పి1045267,ఎం1045677,జె1046304,, పి1045948.

# కిడ్నీ బాధితునికి కాకర్ల ఆర్థికసాయం



**వింజమూరు,జూన్22ప్రభాతవార్త:** వింజమూరులోని యర్రబల్లిపాళెంకు చెందిన బయపురెడ్డి సునీల్ కిడ్నీ వ్యాధితో 10సంవత్సరాలుగా బాధపడుతున్నాడు. సునీల్ అనారోగ్యం గురించి కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్‌కు తెలియజేయగా స్పందించిన ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ వెంటనే ట్రస్ట్ సభ్యుల ద్వారా 10వేల రూపాయల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బయపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, జి.ఎన్.రెడ్డి, బద్దిక సుదర్శన్, బి.మదన్‌రెడ్డి, యర్రబల్లిపాళెం యూత్ పాల్గొన్నారు.

# అన్ని వసతులతో ఇళ్ళ నిర్మాణం



**వరికుంటపాడు,జూన్22,ప్రభాతవార్త:** నవరత్నాలు పేదలకు ఇళ్ళనిర్మాణంలో భాగంగ జగనన్న లేఅవుట్‌లలో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు,సొసైటి అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నంలు అన్నారు.గురువారం జడదేవి గ్రామంలో పట్టాలు పొందిన లబ్దిదారులతో అవగాహ నాస దస్సు నిర్వహించారు.ఇంటి నిర్మాణాలు చేపట్టేవారికి ప్రభుత్వం నుంచి 1.80వేలరూ పాయ లు,డి.ఆర్.డి.ఎ ద్వార 35వేల రుణం అందుతుందన్నారు.కావునలబ్దిదారులు వెంటనే ఇళ్ళ నార్మాణాలు ప్రారంభించాలని సూసించారు. హౌసింగ్ ఎ.ఇ ఎఫ్రాయిమ్,పంచాయతి కార్యదర్శి వై వెంకటే శ్వర్లు,వి.ఆర్.ఒ కేశవ మూర్తి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధీర్‌బాబు,వి.ఆర్.ఎ మస్తాన్,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిలో ఎవరి ఇష్టం వారిదే



**వరికుంటపాడు,జూన్22,ప్రభాతవార్త:** జాతీయ ఉపాదిహామీ పదకం సామాన్య ప్రజానీకానికి ఏమాత్రం ఉపయోగపడుతుందో తెలియదుకాని అందులో పనిచేసే సిబ్బంది జేబులు నింపుతుంది.ఏపిసిబ్బంది ఎక్కడ పనిచేస్తారో అర్దంకాని పరిస్తితి నెలకొంది.మండలంలో ఎ.పి.ఒ పోస్టు ఇచ్‌చార్జ్ పాలనలో వుండడం అలాగే కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడం ఫీల్డ్‌అసిస్టెంట్లకు పండుగగ మారింది.గురువారం కంప్యూటర్ ఆపరేటర్ పనిని ఒక ఫీల్డ్ అసిస్టెంటు ఇన్‌చార్జ్ ఎ.పి.ఒ సమక్షంలోనే నిర్వహిస్తుండడం ప్రభాతవార్త క్లిక్ మనిపిం చింది .మస్టర్లలో లోపాలువున్నా అదికవేతనం వేసిన దొంగమస్టర్‌లు వున్నాయోలేవొ తెలియక పోయిన ఆఫీల్డ్ అసిస్టెంట్ మస్టర్లను ఆన్‌లైలో నమోదుచేయడం అందులో జరిగే లోపాలను అరికట్టలేని పరిస్తితి నెలకొంది.ముఖ్యంగ సిబ్బందిపై పర్యవేక్షణ కొరవడడంతోనేవారిస్టానుసారం వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఉపాదిలో జరిగే అక్రమాలపై ఇటీవల ఒక గ్రామసర్పంచ్ జగనన్న చెబుదాం అనే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అదికారులకు తెలిపేందుకు ప్రయత్నాలు సాగించడం ఆపదక పనితీరును ఎండగడు తుంది.ఇప్పటికైనా జిల్లా అదికారులు మేల్కొని వరికుంటపాడు మండలంలో జరిగే పనులపై పర్యవేక్షించాలని ప్రజలు కోరుచున్నారు.

# విశేష ప్రచారం కల్పించండి..విజయవంతం చేయండి



**నెల్లూరు జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను మహ ప్రభంజనంలా నిర్వహించి, విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకుడు కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి ఐటీడీపీ విభాగ బృందానికి సూచించారు. గురువారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో గిరిధర్‌రెడ్డి ఐటీడీపీ మీడియా బృందంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాలన్నారు. జూలై తొలివారంలో లోకేష్ పాదయాత్ర రూరల్ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని ఆయన తెలిపారు. పాదయాత్ర రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని, అందులో భాగంగా పాదయాత్ర విజయవంతానికి సోషల్ మీడియా కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి దిగ్విజయానికి కృషి చేయాలన్నారు.

# కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో డిజిటల్ సేవలు



**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో నేటి నుండి డిజిటల్ సేవలు ప్రారంభ మయ్యాయని కావలి రెడ్‌క్రాస్ రక్తనిధి డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో స్ట్రెడ్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఇంటాస్ ఫౌండేషన్ వారి సహకారంతో సేఫ్ ట్రాన్స్ అనే సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ మాట్లాడారు. డాక్టర్ సి.లక్ష్మినరసారెడ్డి, కనమర్లపూడి కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప కుమార్‌రెడ్డి,మన్నెమాల గోవిందరెడ్డి తదితర పెద్దల దాతృత్వంతో కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రం ప్రారంభానికి నోచుకుందన్నారు.అంచెలంచెలుగా అభివృద్ది చెందుతూ గత సంవత్సరం జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక దాతల సహకారంతో కాంపోనెంట్ బ్లాక్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన సాఫ్ట్‌వేర్ వల్ల సురక్షితమైన, అత్యంత నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌కు చెందిన సాంకేతిక నిపుణుడు గోను సురేష్ మాట్లాడుతూ ఆధునిక వైద్య రంగంలో రక్త మార్పిడి ప్రతి రోజు ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందన్నారు. రోగుల ఆరోగ్య రక్షణలో కీలకపాత్ర వహిస్తుందన్నారు. సురక్షిత రక్త మార్పిడికి తమ సాఫ్ట్‌వేర్ భరోసా ఇస్తుందన్నారు. దాతల నుండి రక్త సేకరణతో ప్రారంభమై అవసరమైన వారికి రక్తం అందజేసే వరకు, రక్తం యొక్క క్రాస్‌మ్యాచ్ పరీక్షలు, కాలపరిమితి, సురక్షితంగా నిల్వ వుంచడం తదితర అంశాలపై అవసరమైన సూచనలు ఇస్తూ నాణ్యమైన రక్తం రోగులకు అందే విధంగా పనిచేస్తుందన్నారు. మానవతప్పిదాలను నిరోధిస్తుందన్నారు. గత వారం రోజులుగా కావలి రక్తకేంద్రం సిబ్బందికి సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ లక్షల రూపాయలు విలువ చేసే సాఫ్ట్‌వేర్‌కు ఆర్థిక సహకారం అందజేసిన ఇంటాస్ ఫౌండేషన్ వారికి, సకాలంలో సలహాలు ఇచ్చిన నెల్లూరు రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ అజయ్‌బాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశోవర్ధన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చిన సాంకేతిక నిపుణులు సురేష్‌బాబు, రక్త పరీక్షల పర్యవేక్షకులు రాజశేఖర్‌లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు గంధం ప్రసన్నాంజనేయులు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కలికి సాయి శ్రీపవన్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రేవంత్, బి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కసవరాజు వీధిలో అక్రమ నిర్మాణం తొలగించాలి



**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** కావలి పట్టణంలో కసవరాజు వీధిలోని కెఆర్ఎస్ ప్లాజా అపార్ట్‌మెంట్‌కు తూర్పు వైపున కత్యా వారి వీధిలో రోడ్డును ఆక్రమించుకొని నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఆ ప్రాంతం నివాసితులు కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ వి.కె.శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ను కలిసి ఆక్రమణలు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. అసలే కుచించుకుపోయిన కొద్దిపాటి రోడ్డులో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని రాకపోకలకు కష్టతరమని ఈ ప్రాంతానికి చెందిన పఠాన్ గౌస్‌ఖాన్,పి.సుజాత, వి.సుజన, యం.సునీత, తదితరులు అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. కావలి ఆర్డీవో శీనానాయక్ గురువారం మున్సిపల్ బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌ని ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.

# 20 కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, జూన్ 22 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇంటి వద్ద 20 కోట్ల రూపాయలు విలువ చేసే నిషేధిత ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, తాను ఆధారాలతో చెప్పడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్ తెలిపారు. కావలి నమస్కార్ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భరత్‌కుమార్ యాదవ్ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఎంతో తెలివిగా ప్రజల్ని మభ్యపెట్టే విధంగా, ఆయన నిజాయితీపరుడైనట్లు మీడియాలో మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నిర్మించుకున్న ఇంటిలో ప్రభుత్వ భూమి వుందని తాము అనలేదన్నారు. ఆయన 92 సెంట్ల స్థలంలో ఇల్లు నిర్మించుకున్నాడన్నారు. అది పట్టా భూమి అన్నారు. అయితే తన ఇంటి ముందు 153 అంకణాల నిషేధిత ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు, ఆ స్థలానికి ఫేక్ డాక్యుమెంట్ పుట్టించి విజయా బ్యాంకులో అప్పు తీసుకున్నట్లు చెప్పడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఆయన ఇంటి చుట్టూ 33 సెంట్ల భూమి కబ్జా చేసి మూడు కాలువలను కట్టించుకున్నాడని తెలి పారు. 153 నిషేధిత సెంట్ల భూమి, మూడు కాలువలకు 33 సెంట్ల భూమి మొత్తం వెరసి 20 కోట్ల రూపాయల విలువ వుంటుందన్నారు. అయితే ఇంటికి తీసుకున్న రుణాన్ని మాత్రం చెల్లించాడని, కబ్జా చేసిన స్థలానికి మాత్రం బ్యాంకులో రుణం అలాగే వుందని భరత్‌కుమార్ డాక్యుమెంట్ చూపించారు. ఏపీ సర్వే నెంబర్లలో ఈ స్థలాల్ని కబ్జా చేశాడో అన్న వివరాలను అందజేశారు. వీటిని ఆయన దాచిపెట్టి తప్పుదోవ పట్టించేలా తన ఇంటి నిర్మాణంలో ఏమిలేదని సత్యశీలతను చాటిచెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఆయన ఇంట్లోకి రాకపోకలు సాగించే స్థలం కూడా నిషేధిత ప్రభుత్వ భూమి అని తెలిపారు. దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు అందజేసి చర్యలు చేపట్టాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఆక్రమించుకున్న 153 అంకణాల నిషేధిత స్థలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అవినీతి, దందాలు,ఇసుక, గ్రావెల్, అక్రమ లేఅవుట్ల మాఫియాల నుంచి కోట్లాది రూపాయలు గుంజుకున్నాడని కావలి పట్టణ బిపిఎస్, తదితర టీ సెంటర్లలో వైసిపి నేతలు బహిరంగంగా చెబుతున్నారన్నారు. ఎమ్మెల్యే భూదందాల గురించి తనకే చెబుతు న్నారన్నారు. మేము ఆరోపించిన ఇంటి ముందు స్థలం, కాలువలకు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలపై అఖిలపక్ష కమిటీ నిజనిర్ధారణకు ఎమ్మెల్యే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలన్నారు. నిరూపించలేకపోతే సోము వీర్రాజు రాష్ట్ర పదవికి, తాను జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామాలు చేస్తామన్నారు. నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అంటూ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి సవాల్ విసిరారు. ప్రధాని నరేంద్ర మోడీని, రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజును అగౌరపరుస్తూ మాట్లాడటం మంచిపద్ధతి కాదన్నారు. మొగతనం, కుస్తీలు పట్టడం గురించి మాట్లాడటం నోరు అదుపు చేసుకోవాలన్నారు.కర్ణాటకలో మా మంత్రులు నీతో సహవాసం చేయడంతో అక్కడ తాము దెబ్బతిన్నామన్నారు. నీ బెదిరింపులు, హెచ్చరికలు భయపడేది లేదని రానున్న ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెబుతారని భరత్‌కుమార్ హెచ్చరికలు చేశారు. కావలికి చెందిన పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి వ్యాపారాలపై కక్ష సాధింపులకు దిగజారి ఆయన క్వారీలపై 142 కోట్లు ఫెనాల్టీలు ప్రభుత్వం చేత వేయించడం అందరు గమనిస్తున్నారన్నారు.ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, నేతలు మామిడాల వెంకటేశ్వర్లు, పరుసు వెంకటేశ్వర్లు, తిరుపతిస్వామి, కృష్ణ, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత మహిళలకు ఆర్థికసాయం పంపిణీ



**అనంతసాగరం,జూన్22ప్రభాతవార్త:** మండలంలోని పడమటికంభంపాడులోని కత్తి సుహాసినికి రెండు కిడ్నీలు పాడయ్యాయి. గురువారం హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెక్రటరీ కత్తి పెంచలయ్య గ్రామస్తులతో కలసి 30వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ సుహాసిని రోజూ కూలిల పనులు చేస్తూ జీవనం గడిపేదని ఆమెకు ఆపరేషన్ చేసేందుకు సుమారు 6లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారన్నారు. తమ ఫౌండర్ వల్లూరు శ్రీనివాసులు నాయుడు, రొండ్ల రమణారెడ్డి, సభ్యులతో కలసి తాము ఈ ఆర్థికసాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఆపరేషన్‌కు దాతలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# వైఎస్ఆర్ భీమా పంపిణీ



**వింజమూరు,జూన్22ప్రభాతవార్త:** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని తొగటపాళెంకు చెందిన సిద్ధవటం ఓబులురెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు . వెంటనే సర్పంచ్ చెరుకూరు రసూల్ వైఎస్ఆర్‌భీమా పథకంలో భాగంగా 10వేల రూపాయలనగదును తక్షణ సహాయాన్ని ఓబులురెడ్డి సతీమణి వెంకటమమతకు అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ యువరాజ్, వాలంటీర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ యువమోర్చా ఇన్‌చార్జ్‌ల నియామకం



**వింజమూరు,జూన్22ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ భారతీయజనతాపార్టీ ఎస్సీయువమోర్చా నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జ్ జ్యోతి మయూరి, చీదర్ల మల్లిఖార్జునలను ఉద యగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి వెంకట్రావ్ నియ మించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి లో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి పార్టీలో ఉన్నతస్థానం కల్పిస్తారన్నారు. జలదంకి మండలం చింతల పాళెంకు చెందిన చీదర్ల మల్లిఖార్జునను ఎస్సీ యువమోర్చా ఇన్‌చార్జ్‌గా, సీతారామపురంకు చెందిన జ్యోతి మయూరిని మహిళాఇన్‌చార్జ్‌గా నియమించారు.

# నట్టల నివారణా మందు పంపిణీ



**వింజమూరు,జూన్22ప్రభాతవార్త:** వింజమూరు మండలం పోలినాయుడుపల్లి లో గురువారం చాకలికొండ పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మికోటేశ్వరరావ్ ఆధ్వర్యంలో నట్టల నివారణా మందును జీవాలకు పంపిణీ చేశారు. గ్రామంలోని 300గొర్రెలు , మేకలకు ఈ మందును అందించామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాలకు ముందస్తుగా ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణా మందును తాపించాలన్నారు. మూగజీవాల్లో ఆరోగ్యశక్తిని పెంపొందిస్తుందన్నారు . పశుపోషణ, జీవాల వృద్ధి చర్యల్లో భాగంగా ప్రభుత్వం పశుసంరక్షణకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. కావున జీవాల యజమానులు, పశువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బుచ్చిలో టిడిపి ఖాళీ: ప్రసన్న ఎద్దేవ



**బుచ్చి జూన్ 22 ప్రభాతవార్త** బుచ్చి నగరపాలక పంచాయితీలో మండల టిడిపి మాజీ అద్యక్షులు కావలి వెంకటేశ్వర్లు వైసిపిలో చేరడం శుభపరిణామమని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు.కావలి వెంకటేశ ్వర్లు ఆయనతోపాటు మరికొందరికి పార్టీ కండుగా కప్పి పార్టీలో చేర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతు బుచ్చి 90 శాతం టిడిపి ఖాళీ అయిపోయిందని,మరో పదిశాతం మంది ఉన్నారని ఆయన ఎద్దేవ చేశారు. గతంలో టిడిపి లో ఉన్న యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, పుట్టా సుబ్రమణ్యం నాయుడు పార్టీలోకి రావడంతో వైసిపికి మరింత బలం చేకూరిందని అన్నారు.కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్ధానం ఉంటుందని అన్నారు.అనంతరం కావలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు తాను కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పనితీరును చూసి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో బుచ్చి నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,పెన్నా డెల్టా మాజీ అద్యక్షులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు,టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,కోడూరు మధుసూదన్‌రెడ్డి, మోర్ల మురళీ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్,బెళ్లం మల్లారెడ్డి, యరటపల్లి శివకుమార్‌రెడ్డి,యానాదిరెడ్డి,ఇన్నమూరి నరసింహారావు, డాక్టర్ అల్లాబక్ష ,కౌన్సిలర్ రహమత్ భా షా,కౌన్సిలర్ పఠాన్ నస్రీన్,పఠాన్ మహబూబాషా,రమేష్‌రెడ్డి,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన టిడిపి నేత మాలేపాటి



**కావలి రూరల్, జూన్ 22 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ పెదనట్టు బిట్-2 సచివాలయాన్ని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హఠాత్తుగా సందర్శించారు. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో సచివాలయ సిబ్బంది ఎవరు లేకుండా కేవలం ఫ్యాన్లు మాత్రమే తిరుగుతుండటంతో తమ సమస్యలపై స్పందిస్తారంటూ సచివాలయానికి వస్తే సమాధానం చెప్పే వారు కూడా లేరని అక్కడి ప్రజలు మాలెపాటితో మొరపెట్టుకున్నారు.ఇటీవల కాలంలో వాయిల రమణయ్య అనే వ్యక్తి మరణిస్తే మరణ ధృవీకరణ పత్రం కోసం వారి కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు సచివాలయానికి వచ్చినా సమాధానం చెప్పే వారు లేరని మాలేపాటి ముందు వాపోయారు. బావోద్వేగానికి లోనైన మాలేపాటి ప్రభుత్వ వైఖరిపై అగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను నట్టేట ముంచిన ఈ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి యువత ఉపాధ్యక్షులు పెనుబాపల వెంకటేశ్వర్లు, వాయిల తిరుపతి, నాగరాజు, వెంకటేశ్వర్లు, గోపి, శ్రీనివాసులు, ఆవుల చిట్టిబాబు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింహపురి ఎక్స్‌ప్రెస్ సకాలంలో నడిచేలా చూడండి

**బిట్రగుంట, జూన్ 22 ప్రభాతవార్త** సికింద్రాబాద్ నుండి గూడూరు వరకు నడిచే సింహపురి ఎక్స్‌ప్రెస్ సకాలంలో నడిచేలా చూడాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ రైలులో ప్రతి రోజు ఒంగోలు నుండి నెల్లూరు, గూడూరు ప్రాంతాలకు ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. గత కొన్ని రోజుల నుండి ఈ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుండే గంట ఆలస్యంగా బయలుదేరుతుండటంతో ఒంగోలు నుండి నెల్లూరు, నెల్లూరు నుండి గూడూరు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ప్రత్యామ్నాయ మార్గాల్ని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎంతో సౌకర్యంగా వున్న ఈ రైలు సకాలంలో నడిస్తే తమకెంతో ఉపయోగకరంగా వుంటుందని వారు పేర్కొంటున్నారు. ఇకనైనా రైల్వే శాఖ వీరి ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని సరైన వేళల్లో ఈ రైలు నడిచేలా చూడాలని కోరుతున్నారు.

## ఆదరణ కేంద్రంలో భోజన ప్యాకెట్లు పంపిణీ

**బిట్రగుంట, జూన్ 22 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో గురువారం విశ్వనాథరావుపేటకు చెందిన స్వర్గీయ ఎస్.విజయ్‌కుమార్ జ్ఞాపకార్థం వారి కుమారులు సంతోష్, ప్రత్యూష్‌లు సమీవుల్లా ముతహర్ ఆధ్వర్యంలో అనాధలకు భోజన ప్యాకెట్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఇటీవల ఎస్.విజయ్‌కుమార్ మృతి చెందడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు మాట్లాడుతూ విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులు అనాధలకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సమీవుల్లాతో పాటు విశ్వనాధరావుపేట వార్డు సభ్యుడు బొంతా సుధీర్, సుజిత్‌మిశ్ర తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడు శ్రీను అంత్యక్రియలకు 5 వేలు అందజేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, జూన్ 22 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు వినాయక కాల నీలో పుట్టుకతోనే దివ్యాంగుడుగా జన్మించిన శ్రీను అకాల మరణం చెందారు. ఆయన అంత్యక్రియలు ని మిత్తం గురువారం సంయుక్త సేవా సంస్థ సభ్యులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర 5 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ దివ్యాంగుడైన శ్రీను అకాల మరణం చెందిన వెంటనే ఆయన బావ సంస్థకు తెలియజేశారన్నారు. సంస్థ సభ్యులు వెంటనే స్పందించి 5 వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. శ్రీను ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. శ్రీను వాళ్ల ఇంటిలో ఆయన అక్క కుమారుడు అంకమ్మరావు కూడా పుట్టు దివ్యాంగుడు కావడం బాధాకరమని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి సంయుక్త సేవా సంస్థ ద్వారా వారి రక్షణ బాధ్యతలు స్వీకరించి ప్రతి నెల వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదు అందజేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా అబ్దుల్ జలీల్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నేత, మాజీ కార్పొరేటర్ షేక్.అబ్దుల్‌జలీల్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మిలిటరీ కాలనీలోని వారి నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ నేతలు ఆధ్వర్యంలో జలీల్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు జలీల్‌ను భారీ గజమాలతో సత్కరించారు. భారీ ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అబ్దుల్ జలీల్ కేక్‌ను కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్, హయత్‌బాబాలు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపుకోసం అబ్దుల్‌అజీజ్, అబ్దుల్‌జలీల్‌ల నాయకత్వంలో కష్టపడి పనిచేస్తామన్నారు. జలీల్ ఇలాంటి పుట్టినరోజులను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాతంగి.కృష్ణ, కే.వెంకటసాయిబాబా, కనపర్తి.గంగాధర్, ఇక్బాల్, దారా.మల్లి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఇనమడుగు పాఠశాల విద్యార్థిని ఎంపిక



**ఇనమడుగు(కోవూరు,) జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని ఏ. రమోలా నవోదయ ప్రవేశానికి ఎంపికయిందని పాఠశాల ఉపాధ్యాయిని సునీత తెలిపారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో రమోలాను సహచర ఉపాధ్యాయులు విమల కుమారి, అమరావతిలు ప్రత్యేకంగా అభినందించారు.

## జగనన్న సురక్ష విజయవంతం చేయాలి



**పోతిరెడ్డిపాలెం(కోవూరు,) జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో జూలై 1వ తేది నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో గురువారం ఈ కార్యక్రమంపై వలంటీర్లకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం చేటప్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 30వ తేది వరకు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు కలిసి వారి వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వానికి సంబంధించిన పథకాలు, సర్టిఫికేట్లు, ఇతరత్రా ఏమైనా వారికి రావాల్సి ఉంటే అటువంటి వారి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. జూలై 1వ తేది నుంచి 31వ తేది వరకు ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అర్హత కలిగిన వారందరికీ వీటిని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఆదినారాయణ, గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రవేశపెడుతున్న జగనన్న గోరుముద్ద పథకంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు మెనూను సక్రమంగా అమలు చేయాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ తెలిపారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి జగనన్న గోరుముద్ద పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రబాబు, విద్యాకమిటీ చైర్మన్ సునీల్, తదితరులు ఉన్నారు.

## బీమా కొరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు భీమా పథకం సంబంధిత రైతులకు పూర్తిస్థాయిలో వర్తించాలంటే దీనికి సంబంధించి కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు తెలిపారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలోని ఓ ఆదర్శ పాడి రైతు పొలంలో పశువుల భీమాకు సంబంధించి కొలతలు తీసే కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పశువుకు భీమా చేయాలంటే దానికి సంబంధించిన కొలతలను పూర్తిగా నమోదుచ చేయాల్సి ఉందన్నారు. దీనిని సంబంధిత పశు వైద్యుడు తప్పనిసరిగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, వెటర్నరీ ఏవో సజ్జాద్, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## కళాశాలలో చేరేందుకు ఈనెల 24 ఆఖరు



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సవంత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులలో ప్రవేశం పొందడానికి అడ్మిషన్ రిజిస్ట్రేషన్‌కు ఈ నెల 24వ తేది ఆఖరు అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. కోవూరులోని డిగ్రీ కళాశాలలో గురువారం ఆమె మాట్లాడుతూ డిగ్రీ కోర్సులకు సంబంధించి సైన్స్, ఆర్ట్స్, కంప్యూటర్ సైన్స్ చదువుకునే విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి సత్వరమే చేరాలన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**పాటూరు(కోవూరు), జూన్ 22 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈవోపీఆర్డీ ఆదినారాయణరావు అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను, చెత్త బుట్టలను ఉపయోగించుకోవాలన్నారు. పంచాయతీ అభివృద్ధికి గానూ సకాలంలో ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్దను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**పాటూరు(కోవూరు), జూన్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ఏఎంవో వై. శాంతకుమారి అన్నారు. కోవూరు మండలం పాటూరు ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీ నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యతగా భోజనాన్ని తయారు చేయాలన్నారు. తప్పనిసరిగా మెనూలో నిర్దేశించిన విధంగా ప్రతి రోజూ కూరలు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా తిని సంతృప్తిని వ్యక్తం చేశరు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ అహ్మద్, రమేష్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్ భీమతాటి వెంకటరమణయ్య, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ శ్రీనివాసులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలకు 2 లక్షల కోట్లు : ఎమ్మెల్యే ప్రసన్న



**బుచ్చి జూన్ 22 ప్రభాతవార్త** జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన నాటి నుండి నేటి వరకు 2 లక్షల కోట్లు పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలకు ఇచ్చిన మంచి మనస్సున వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో 9,10 వార్డుల పరిధిలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించిన ఆయన మాట్లాడుతు ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలో 68 సచివాలయాల పరిధిలో సుమారు 80 వేల ఇండ్లు తిరగడం జరిగిందని అన్నారు. ప్రజలందరు విశేషంగా ఆదరిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని అన్నారు. అందరి చూపు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో బుచ్చి నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తహసిల్దారు సుధీర్‌బాబు,ఎంపిడి పెంచలశ్యామ్,పెన్నాడెల్టా మాజీ అద్యక్షులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,కోడూరు మధుసూదన్‌రెడ్డి, మోర్ల మురళీ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్,బెళ్లం మల్లారెడ్డి, యరటపల్లి శివకుమార్‌రెడ్డి,యానాదిరెడ్డి,ఇన్నమూరి నరసింహారావు, డాక్టర్ అల్లాబక్ష ,కౌన్సిలర్ రహమత్‌భాషా,కౌన్సిలర్ పఠాన్ నస్రీన్, మైనార్టీనాయకులు అల్లాబక్ష,పఠాన్ మహబూబాషా,రమేష్‌రెడ్డి, వైసిపినాయకురాలు బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు ,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## గ్రావెల్ తవ్వకాలపై పారదర్శకంగా సర్వే జరపాలి

**బుచ్చి జూన్ 22 ప్రభాతవార్త** కనిగిరి రిజర్వాయర్‌లో 920 సర్వే నెంబర్‌లో పారదర్శకంగా సర్వే



నిర్వహించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుదీర్ కోరారు.కనిగిరి రిజర్వాయర్ వద్ద వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సహజసిద్ధంగా ఉన్న కనిరిగి రిజర్వాయర్ కట్టను దోచుకోవడం వల్ల వరదలు వస్తే చుట్టుపక్కల గ్రామాలు మునిగిపోతాయని తీవ్ర ఆస్తినష్టం,ప్రాణ నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కనిగిరి రిజర్వాయర్‌లో 920 సర్వే నెంబర్‌లో అక్రమ గ్రావిల్ తవ్వకాలు సాగిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం లోకాయుక్తలో సర్వే నిర్వహించి ,అధికారులు కఠినంగా వ్యవహారించి 40 అడుగుల లోతు 40 ఏకరాల గ్రావిల్‌తవ్విన అక్రమార్కులను బయటపెట్టాలని వారు కోరారు. కనిగిరి రిజర్వాయర్‌లో పేదలకు భూములు ఇస్తే వాటిని పెత్తదారులు చేజిక్కించుకొని వాటిని పొలాలలు చేపల చెరువులు చేసుకొని సంపాదించుకుంటున్నారని వారు ఆరోపించారు. కోవూరు నియోజకవర్గంలో పేద ప్రజలకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి క్లాస్ వారు జరుగుతుందని పదెపదె తాము వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిపారు.గ్రావిల్ తోలకాలవల్ల నియోజకవర్గంలో రోడ్లన్ని అద్వాన్నంగా తయారౌతున్నా అక్రమరవాణా మాత్రం ఆగడం లేదని వారు విమర్శించారు. ఎవ్వరైనా ప్రశ్నిస్తే వారిపైన అక్రమంగా కేసులు పెట్టడం వారిని బెదిరించడం జరుగుతుందని అన్నారు. జనసేనపార్టీ తరుపున నేషనల్ ట్రిబ్యునల్‌కోర్టును ఆశ్రయించాలని అనుకున్న తరుణంలో లోకాయుక్తకి ఎవ్వరు ఫిటిషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.గ్రావిల్ తవ్వకాల విషయంలో అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని వారు సవినయంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సహజ వనురుల దోపిడిని అరికట్టి సమాజ శ్రేయస్సును కాంక్షించాలని అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరు తప్ప కుండా పరిస్థితులన్ని గమనించి మంచి నిర్ణయం తీసుకొని ఓట్లు వేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, ఉపాధ్యాక్షులు బద్దెపూడి సుధీర్,బుచ్చి మండల నాయకులు షారు,సాయి,కాషిప్,ప్రశాంత్‌గౌడ్, హేమచంద్రయాదవ్, ఖలీల్,కేశవ్ తదితరులు పాల్గోన్నారు.

## కిషోర్ వైద్యం కోసం కాకర్ల ఆర్ధిక సహాయం

**సీతారామపురం జూన్ 22 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురం అరుంధీయవాడలో నివశిస్తున ్న పిడితల కిషోర్ అనారోగ్యం కారణంగా చెన్నై హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు.గ్రామస్తులు ఉదయగిరి టిడిపినాయకులు కాకర్ల చారిటబుల్‌ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స ్పందించి తన వంతు ఆర్ధికసహాయంగా పది వేల రూపాయాలు ట్రస్టు సభ్యుల ద్వారా అందించడం జరిగింది.కాకర్ల సురేష్ సేవా కార్యక్రమాల పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ట్రస్టు కో ఆర్డినేటర్ సుమన్, ట్రస్టు సభ్యులు తిరపతయ్య,బుజ్జి ,కన్నా, తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్ధిని అభినందించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి రూరల్, జూన్ 22 ప్రభాతవార్త** కావలి పాతవూరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్ధి విష్ణు సూర్యప్రకాష్ ఇంట ర్మీడియట్‌లో, ఎపిఇసెట్‌లో ప్రతిభను చాటిచెప్పడంతో గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అభినందించారు. 2023 సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో విష్ణుసూర్యప్రకాష్ 971 మార్కులు, ఎపిఇసెట్‌లో 2219 ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా విష్ణుసూర్యప్రకాష్‌ను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి అభినందించారు. అదే కళాశాలకు చెందిన పి.అహ్మద్‌ఖాన్ 4270వ ర్యాంక్, పఠాన్ అఫ్రిజ్‌ఖాన్ 7740వ ర్యాంకులు సాధించారు.ఇంతటి ఘనమైన ర్యాంకులు సాధించిన సందర్భంగా కళాశాల యాజమాన్యంను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.లుకోధర్, కరస్పాండెంట్ ఎస్.వెంకయ్య, డైరెక్టర్ పి.వి.ఎస్.ప్రసాద్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆకాష్‌రాం మృతికి కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ధర్నా

సైదాపురం జూన్ 22 ప్రభాతవార్త పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు పెట్టిన చిత్రహింసలకు తట్టుకోలేక మనస్థాపానికి గురై పోలీస్‌స్టేషన్‌లో అందుబాటులో వున్న పురుగుల మందు త్రాగి మృతి చెందిన వంగపాటి ఆకాష్‌రాం మృతికి పోలీసులే కారణమని ,వారిపైన చర్య తీసుకోవాలని కోరుతు బంధువులు,దళిత ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తు సైదాపురం పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపైన బైటాయించి నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి,ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీపోరం,అఖిల భారత రైతు కూలి సంఘం బందువులకు మద్దతు తెలియజేస్తు వారికి అండగా ఆందోళన కార్యక్రమంలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు సైదాపురం ఎస్‌ఐ నాగబాబు ఒ ప్రేమ వ్యవహారంలో దళిత యువకుడ్ని 5 రోజులు పాటు చిత్రహింసలు పెట్టి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరించారని వారు ఆగ్రహాం వ్యక్తం చేశారు.దళితయువకుడు ఆకాష్‌రాం మృతికి కారణమైన ఎస్‌ఐ నాగబాబుని,కానిస్టేబుల్స్‌ని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదని దానికి ఉదహరణే సైదాపురంలో జరిగిన సంఘటన అని వారు ఆరోపించారు. ఉన్నతాధికారులు ఈఘటనపై స్పందించాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈవిషయంపై స్పందించిన డిఎస్‌పి ఎన్ కోటారెడ్డి ఆందోళన కారుల వద్దకు వచ్చి ఎస్‌ఐని,కానిస్టేబుల్ వీరభద్రం ని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాలు జారి చేశారని ఆయన తెలిపారు.ఈ సంఘటనపై మరింత విచారణ జరిపి దీనికి కారణమైన వారిపైన చర్య తీసుకుంటామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ వెంకటగిరి ఇన్‌చార్జి మంగలపూర్తి సురేష్ మాదిగ,ఎంఎస్‌పి నాయకుడు అంబేద్కర్‌మాదిగ, అఖిల బారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ పోలయ్య, ఆల్‌ఇండియా ఎస్‌సిఎస్‌టి మైనార్టీ పోరం విద్యార్ధినాయకుడు మణి, యువకుడు బందువులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గోన్నారు

## దివ్యాంగ చిన్నారుల మానసిక అభివృద్దికి ఐఇఆర్పీలు తోడ్పడాలి



**నెల్లూరు,జూన్22 ప్రభాతవార్త-విద్య** జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన ది వ్యాంగ పిల్లలకు చదువుతోపాటూ వారి యెక్క మానసిక,శారీరక అభివృద్ధికి ఐఇఆర్పీలు తోడ్పాటునందించాలని జి ల్లా సహిత విద య సమన్వయకర్త సి తారి ధనమ్మ పేర్కొన్నారు. గురు వారం నగరంలోని స్థానిక దర్గామిట్ట బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్రశిక్ష ఆద్వర్యంలో సహిత విద్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని భవితా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఐఇ ఆర్పీల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనమ్మ మాట్లాడుతు 0-18 సంవత్సరాల దివ్యాంగ పిల్లలు అందరూ సద రం పర్టిఫికేట్ కలిగి ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు.

అర్హులైన ప్రత్యేక అవసరాలు కలిగిన వారు పొందుతున్న పెన్షన్ వివరాలను తెలుసుకోవాలన్నారు. సధరన్ సర్టిఫికేట్ ప్రతి దివ్యాంగ విద్యార్థి పొందేలా చేసి తద్వారా అం దరికి ప్రభుత్వ సంక్షేమాలు అందేలా చే యాలని ఆదేశించారు.

భవితా కేంద్రాల్లో ఉన్న ప్రతి ఐఇఆర్పీలు వారి వారిమండల పరిధిలో ఇండిట సర్వే నిర్వహించి ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను గుర్తించి వారికి చదువుపై ఆశక్తి పెంపొంది, పాఠశాలల్లో చేరేలా కృషిచేయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





























